Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 22 ] AMARAVATI, MONDAY, 19th SEPTEMBER, 2022.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 19th September, 2022.

## L. A. Bill No. 22 of 2022

### A BILL TO REPEAL THE ANDHRA PRADESH (ANDHRA AREA) TENANCY ACT, 1956.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-third Year of the Republic of India as follows:-

1. (1) This Act may be called the Andhra Pradesh (Andhra Area) Tenancy Repeal Act, 2022. Short title and commencement.

(2) It shall come into force at once.

2. The Andhra Pradesh (Andhra Area) Tenancy Act, 1956 is hereby repealed. Repeal and savings. Act No. XVIII of 1956.

Provided that such repeal shall not affect the previous operation of the said Act and subject thereto, anything done or any action taken in the exercise of any power conferred by or under the Act.

3. The provisions of section 8 of the Andhra Pradesh General Clauses Act, 1891 shall apply. Applicability of the A.P. General Clauses Act, 1891. Act No.I of 1891.

## STATEMENT OF OBJECTS AND REASONS

1. Government, with a view to provide hassle free crop loans from the State or Central Government or Co-operative Society or Scheduled bank or other financial institutions owned, controlled or managed by the State Government or Central Government and for claiming Crop Insurance, Crop damages of any other benefits or facilities given by the Government to the cultivators of agricultural lands has come up with the Andhra Pradesh Crop Cultivator Rights Act, 2019.

2. Government, while enacting the Andhra Pradesh Crop Cultivator Rights Act, 2019 itself repealed The Andhra Pradesh Land Licensed Cultivators Act, 2011.

3. The Andhra Pradesh (Andhra Area) Tenancy Act, 1956 shall be repealed duly following the procedure.

Hence, it is proposed to repeal The Andhra Pradesh (Andhra Area) Tenancy Act, 1956.

**DHARMANA PRASADA RAO,**
MINISTER FOR REVENUE,
REGISTRATION & STAMPS,
GOVERNMENT OF ANDHRA PRADESH.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh (Andhra area) Tenancy Repeal Bill, 2022, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**DHARMANA PRASADA RAO,**
MINISTER FOR REVENUE,
REGISTRATION & STAMPS,
GOVERNMENT OF ANDHRA PRADESH.

**P. BALAKRISHNAMACHARYULU,**
*Secretary to State Legislature.*

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
2022, సెప్టెంబరు నెల, 19వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2022 లోని 22వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంత) కౌలుదారీ చట్టము, 1956ను రద్దు చేయుటకు బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంత) కౌలుదారీ రద్దు చట్టము, 2022 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది వెంటనే అమలులోనికి రావలెను.

2. ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంత) కౌలుదారీ చట్టము, 1956ను ఇందుమూలముగా రద్దు చేయడమైనది. రద్దు మరియు మినహాయింపులు. 1956లోని XVIIIవ చట్టము.

అయితే, అట్టి రద్దు సదరు చట్టము యొక్క పూర్వ అమలును మరియు దానికి లోబడి ఆ చట్టము ద్వారా లేక దాని క్రింద ప్రదత్తము చేసిన ఏదేని అధికారమును వినియోగించుకొని చేసిన దేనినైనా లేక తీసుకొనిన ఏదేని చర్యనైనా ప్రభావితం చేయదు.

3. ఆంధ్రప్రదేశ్ సాధారణ ఖండముల చట్టము, 1891లోని 8వ పరిచ్ఛేదపు నిబంధనలు వర్తించును. ఆంధ్రప్రదేశ్ సాధారణ ఖండముల చట్టము, 1891 వర్తింపు. 1891లోని 1వ చట్టము.

## ఉద్దేశాలు - కారణాలు

1. రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వము లేదా సహకార సంఘము లేదా షెడ్యూల్డ్ బ్యాంకు లేదా రాష్ట్ర ప్రభుత్వము లేదా కేంద్ర ప్రభుత్వము స్వామిత్వము, నియంత్రణ లేదా నిర్వహణను కలిగియున్న ఇతర ఆర్థిక సంస్థల నుండి చికాకులులేని పంట ఋణాలను సమకూర్చడానికి మరియు వ్యవసాయ భూముల రైతులకు పంట బీమా, పంట నష్టాలు లేదా ప్రభుత్వము ఇచ్చు ఏవేని ఇతర ప్రయోజనాలు లేక సదుపాయాలను క్లెయిము చేయుటకుగాను ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారు హక్కుల చట్టము, 2019ను తీసుకొచ్చింది.

2. ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారు హక్కుల చట్టము, 2019ను చేస్తున్నపుడు ఆంధ్రప్రదేశ్ భూమి లైసెన్సు పొందిన సాగుదారుల చట్టము, 2011 దానంతట అదే రద్దయింది.

3. తగిన విధముగా కార్యవిధానమును అనుసరించి ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంత) కౌలుదారీ చట్టము, 1956ను రద్దు చేయవలెను.

4. అందుచేత ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంత) కౌలుదారీ చట్టము, 1956ను రద్దు చేయాలని ప్రతిపాదించడమయింది.

ధర్మాన ప్రసాదరావు<br>
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు<br>
స్టాంపుల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంత) కౌలుదారీ రద్దు బిల్లు, 2022ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

ధర్మాన ప్రసాదరావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.